www.manatelangana.news
మన తెలంగాణ

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

## హుస్నాబాద్ ఎంపీడీవో రమేష్ పిలుపు



మన తెలంగాణ/ హుస్నాబాద్ : గ్రామాలలో తడి, పొడి, హానికరమైన చెత్తను వేరువేరుగా సేకరించి.. సెగ్రిగేషన్ చేసి.. తడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్, పొడి చెత్తను రీసైకిలింగ్ పంపించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని హుస్నాబాద్ ఎంపీడీవో రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సహసచంద సేవా సంస్థ సిజిబి సౌజన్యంతో మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల సిబ్బందికి బిల్డింగ్ కెపాసిటీ, ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సహసచంద సేవా సంస్థ పని చేస్తుందని.. సంస్థ ఫెయిల్ సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని.. శిక్షణలో భాగంగా సలహాలు, సూచనలను పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీలో సిబ్బంది అమలు చేయాలన్నారు. సకాలంలో సిబ్బందికి వేతనం.. ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి గ్లౌజులు, షూ, రిఫ్లెక్టి జాకెట్, మాస్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ మోహన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇటికాల చిన్న, ఫీల్డ్ సూపర్వైజర్ లు బాలరాజు, వేల్పుల సంపత్, సిద్ధగోని శ్రావణి, లింగాల వినీత్, ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.